నమస్తే తెలంగాణ **Hyd Edn Pg No. 24**

http://epaper.ntnews.com/c/31165592

# ఘనంగా ట్రిపుల్ఐటీ స్నాతకోత్సవం

కొండాపూర్ : రోబోలను పరుగులు పెట్టించే ట్రిపుల్ ఐటీ విద్యార్థులు 17వ స్నాతకోత్సవంలో భారతీయ సంప్రదాయాన్ని చాటిచెప్పారు. పంచె, కండువలతో అబ్బాయిలు, చీరకట్టు, చుడీదార్లతో అమ్మాయిలు అచ్చమైన సంప్రదాయాలను తీసుకువచ్చారు. శనివారం గచ్చిబౌలిలోని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ట్రిపుల్ఐటీ) 17వ స్నాతకోత్సవం గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయా విశ్వవిద్యాలయ ఆవరణలోని గ్లోబల్‌పీస్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కోర్సులు పూర్తి చేసి పట్టాలందుకున్న విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో ఆకట్టుకున్నారు. 423 మంది గ్రాడ్యుయేట్లు పట్టాలు అందుకోగా, ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో 136 రీసెర్చ్ విద్యార్థులు, 11మంది పీహెచ్‌డీ విద్యార్థులు ఉండడం విశేషం. ట్రిపుల్ఐటీ గోల్డ్‌మెడల్‌ను బీటెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విద్యార్థి ఫార్కియా కేశవులా సొంతం చేసుకోగా, బీటెక్ బెస్ట్ ఆల్ రౌండర్‌గా అంజలి అనిల్ పీనోయి ఎంపికయ్యారు. వీరితోపాటు మరో 11 మంది ప్రోగ్రామ్ గోల్డ్ మెడల్స్‌ను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఇన్ఫోసిస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ క్రిస్ గోపాలక్రిష్ణ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్లుగా పట్టాలు అందుకున్న విద్యార్థులు లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. వ్యాపార రంగంలో రాణించాలనుకునే వారు వినియోగదారుల కేంద్రంగా వ్యాపారాలు సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ఐటీ డైరెక్టర్ పీజే నారాయణ్, డీన్లు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పట్టాలను అందజేస్తున్న ఇన్ఫోసిస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ క్రిస్ గోపాలక్రిష్ణ, డైరెక్టర్ నారాయణ్ తదితరులు

Hyd Edn Pg No. 5



# జ్ఞాపకాలను మిగిల్చి.. భవిష్యత్ వైపు కదిలి..

- పలువురు విద్యార్థులకు బంగారు పతకాలు
- అంజలి అనిల్ షెనాయ్ బహుముఖ ప్రతిభ
- ఘనంగా ట్రిపుల్ ఐటీ స్నాతకోత్సవం



ఈనాడు డిజిటల్, హైదరాబాద్: కళాశాల ప్రాంగణం.. ఈ పేరు వింటేనే మదిలో పులకింత మొదలవుతుంది. స్నేహాలు చిగురించేది.. అల్లరి మొదలయ్యేది ఇక్కడే. చిన్నపాటి గిల్లికజ్జాలు.. చదువు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఇలా చెప్పుకొంటూ పోతే ఎన్నో మధురానుభూతుల్ని అందిస్తుంది. విద్యా సంవత్సరం మొదటి నుంచి చదువు పూర్తి చేసుకునేవరకు అనేక జ్ఞాపకాలను అందించడంతో పాటు భవిష్యత్తుకు మార్గదర్శనం చేస్తుంది. ఇలాంటి అపురూప క్షణాలకు వీడ్కోలు పలికే రోజు వస్తే.. అదే ప్రాంగణం నుంచి బయటకు వచ్చే సమయం వస్తే ఎలా ఉంటుంది. గుండెల్లో చిన్నగా బాధ మొదలవుతుంది. స్నేహితులను, జ్ఞాపకాలను వదిలేసి రేపటి నుంచి మళ్లీ కొత్త ప్రపంచంలోకి వెళ్లాలి.. మళ్లీ కొత్త స్నేహితులు.. కొత్త వాతావరణం వీటికి అలవాటు పడాలంటే కాస్త సమయం పడుతుంది... ఇవన్నీ ట్రిపుల్ ఐటీ విద్యార్థుల మనోగతాలు. శనివారం గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్-శాంతి సరోవర్‌లో ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ ప్రాంగణంలో 17వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పర్ల్యయు పర్వ్ కేశవ్‌లాల్, ఆల్‌రౌండ్ ప్రతిభతో అబ్బురపరిచిన అంజలి అనిల్ షెనాయ్ బంగారు పతకాలు అందుకున్నారు. ప్రాంగణంలో తాము పొందిన మధురానుభూతులు, భవిష్యత్తు ఆలోచనలను వారు పంచుకున్నారిలా...



రాజిరెడ్డి, గోపాలకృష్ణన్ నుంచి పట్టా అందుకుంటున్న అంజలి

## నాన్నతో కలిసి సంస్థ ప్రారంభిస్తా

**- యాసల చైతన్య రాఘవ**



మాది సిద్దిపేట జిల్లా. నాన్న ఆర్కిటెక్ట్. చిన్నప్పట్నుంచి ఆయన చేస్తున్న పనిని గమనిస్తూ పెరగడం వల్ల ఆయనకు చేదోడువాదోడుగా ఉండాలని ఎప్పుడూ అనుకునే వాడిని. మా బాబాయ్ సైతం ఆర్కిటెక్ట్. ప్రస్తుతం అమెరికాలో పనిచేస్తున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌లో ఎంటెక్ కోసం ఇక్కడ చేరాను. కాస్త అనుభవం వచ్చాక మా నాన్నతో కలిసి సొంతంగా సంస్థ ప్రారంభిద్దామని అనుకుంటున్నాను.

## రీసెర్చ్ అసిస్టెంట్‌గా చేరాను

**- అంజలి అనిల్ షెనాయ్**

నేను కర్ణాటకకు చెందిన అమ్మాయిని. బీటెక్ (సీఎస్ఈ) పూర్తి చేశాను. ట్రిపుల్ ఐటీలో నాలుగేళ్లలో ఎన్నో మధురానుభూతుల్ని మిగిల్చింది. కేవలం చదువుకే పరిమితం కాకుండా కాలేజీలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొనడం వల్లే మర్చిపోలేని జ్ఞాపకాలను పదిలపర్చుకునే అవకాశం దక్కింది. కాలేజీ ఫెస్ట్‌ను ఎప్పటికీ మర్చిపోలేను. ఇతర క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నాను. ఇంటర్ కాలేజీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ప్రాంగణం తరఫున పాల్గొన్నాను. క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన అనేక కమిటీల్లో సభ్యురాలిగా ఉన్నాను. విజన్ ల్యాబ్‌లో పని చేయడం మర్చిపోలేని అనుభూతి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్-బెంగళూరులో రీసెర్చ్ అసిస్టెంట్‌గా చేరబోతున్నాను. చిన్నప్పటి నుంచి చదువు, క్రమశిక్షణ కమిటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లో చురుకుగా పాల్గొనడం వల్లే ప్రస్తుతం ఆల్‌రౌండ్ పెర్ఫార్మెన్స్‌లో బంగారు పతకం లభించిందని అనుకుంటున్నాను. ఇక్కడికి రాక ముందు పరిశోధన రంగంలో రాణించేందుకు అవకాశం ఉంటుందని తెలియదు. ఇక్కడికి వచ్చాక నా లక్ష్యం పూర్తిగా మారిపోయింది. అవకాశాలను అందిపుచ్చుకోవడంలో.. లక్ష్యం నెరవేర్చుకునేందుకు క్యాంపస్ ఎంతగానో సహకరించింది.

## రోబోటిక్స్‌లో పరిశోధన చేయాలని ఉంది - పర్మీయ పర్స్ కేశవ్‌లాల్



బీటెక్(ఈసీఈ) పూర్తి చేశాను. మాది గుజరాత్. చదువు, క్రీడలు, పరిశోధన, శాస్త్ర సాంకేతిక రంగాలు అంటూ అందరూ వారి రంగాలను ముందే ఎంచుకుంటారు. ఇక్కడికి వచ్చాక నా రంగం ఏంటి, ఎందులో నేను సమర్థంగా రాణించగలను అనే విషయాలు తెలుసుకున్నాను. పరిశోధన రంగంపై ఇక్కడే తెలిసింది. రోబోటిక్స్‌కు సంబంధించిన అంశాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రపంచంలోనే ప్రముఖ విశ్వవిద్యాలయం సీఎంయూ (కార్నెగీ మెల్లన్ యునివర్సిటీ)లో రోబోటిక్స్‌లో మాస్టర్స్ చేయాలని అనుకుంటున్నాను. నెమ్మదిగా ఈ రంగంలో రాణించగలననే నమ్మకం ఏర్పడింది. ప్రాంగణ ఆచార్యులు వెన్ను తట్టి ప్రోత్సహించడంతో ఇది సాధ్యమైంది.

# నాలుగో పారిశ్రామిక విప్లవానికి నూతన ఆవిష్కరణలే పునాది

గచ్చిబౌలి: శాస్త్రసాంకేతిక రంగాల్లో వెలుగు చూస్తున్న నూతన ఆవిష్కరణలు భవిష్యత్తులో నాలుగో పారిశ్రామిక విప్లవానికి మార్గం చూపుతున్నాయని ఇన్ఫోసిస్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ క్రిస్ గోపాలకృష్ణన్ అన్నారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్ఐటీ-హెచ్ స్నాతకోత్సవాన్ని శనివారం బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తి చేసిన 423 మంది విద్యార్థులకు, 11 మందికి పీహెచ్‌డీ పట్టాలు అందజేశారు. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన క్రిస్‌గోపాలకృష్ణన్ మాట్లాడుతూ.. యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ట్రిపుల్ఐటీ హైదరాబాద్ పాలక మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ రాజ్‌రెడ్డి మాట్లాడుతూ.. ట్రిపుల్ఐటీ ఏర్పాటైన 20 ఏళ్లలోనే జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ట్రిపుల్ఐటీ డైరెక్టర్ పి.జె.నారాయణన్, రిజిస్ట్రార్ ప్రదీప్ కుమార్, అకాడమిక్స్ డీన్ జయంతి శివస్వామి తదితరులున్నారు.



సెల్ఫీలు తీసుకుంటున్న విద్యార్థినులు

Hyd Edn Pg No. 20

http://epaper.andhrajyothy.com/c/31165701

హైదరాబాద్ ● ఆదివారం 12 ఆగస్టు 2018 ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

# యువత చేతుల్లోనే దేశ భవిత

- క్రిస్ గోపాలకృష్ణన్
- అట్టహాసంగా ట్రిపుల్ ఐటీ స్నాతకోత్సవం



విద్యార్థినికి పట్టా అందిస్తున్న గోపాలకృష్ణన్, రాజిరెడ్డి, ప్రతినిధులు



స్నాతకోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ప్రతినిధులు

రాయదుర్గం, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): డిజిటల్ టెక్నాలజీలో వస్తున్న నూతన ఆవిష్కరణలు ప్రజల మధ్య దూరాన్ని తగ్గిస్తున్నాయని ఇన్ఫోసిస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ క్రిస్ గోపాలకృష్ణన్ అన్నారు. గచ్చిబౌలి బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్‌లో శనివారం ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ 17వ స్నాతకోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ యువత చేతుల్లోనే దేశం భవిత ఉందన్నారు. ప్రతి సమస్యనూ ఒక అవకాశంగా తీసుకుని, పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ట్రిపుల్ ఐటీ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ వయస్సుతో నిమిత్తం లేకుండా టెక్నాలజీని ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వస్తోందన్నారు. విద్యార్థులు కొత్త ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ పి.జె.నారాయణన్ మాట్లాడుతూ 20ఏళ్ల ట్రిపుల్ ఐటీ ప్రయాణంలో నూరుశాతం ప్లేస్‌మెంట్స్ సహా పలు మైలురాళ్లను దాటామన్నారు. అనంతరం 423 మంది విద్యార్థులకు పట్టాలు అందించారు. ఇందులో 136 మంది పరిశోధక విద్యార్థులు, 11 మంది పీహెచ్‌డీ విద్యార్థులు ఉన్నారు. 13మంది గోల్డ్ మెడల్ సాధించారు.

## బీటెక్ బెస్ట్ ఆల్ రౌండర్ అవార్డు

కర్నాటక నుంచి వచ్చి ట్రిపుల్ ఐటీలో చేరాను. డిగ్రీలో పరిశోధనలతో కూడిన విద్యను అందించడం ఇక్కడి ప్రత్యేకత. ట్రిపుల్ ఐటీ వాతావరణం, ఫ్యాకల్టీ బోధనా విధానాలు విద్యార్థులను ఉన్నతంగా మారుస్తాయి. బీటెక్ బెస్ట్ ఆల్ రౌండర్ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం నేను బెంగళూరులో ఓ ప్రతిష్ఠాత్మక పరిశోధన సంస్థలో రీసెర్చ్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్నాను.

\- అంజలి అనిల్ షెనాయ్



గోల్డ్ మెడల్ సాధించిన అంజలి, కేశవలాల్

## రోబోటిక్స్‌పై మాస్టర్ డిగ్రీ

గుజరాత్ నుంచి వచ్చి ట్రిపుల్ ఐటీలో చేరాను. నాకు రోబోటిక్స్‌పై ఆసక్తి ఉంది. నా టాలెంట్‌ను క్యాంపస్ గుర్తించింది. ఇక్కడి బోధనా విధానం ఎంతో ప్రభావితం చేసింది. గోల్డ్‌మెడల్ రావడం ఆనందంగా ఉంది. రోబోటిక్స్‌పై మాస్టర్ డిగ్రీ కోసం యూఎస్‌కు వెళ్తున్నాను.

\- పర్మి యువర్స్ కేశవలాల్

తెలంగాణ

సాక్షి Hyd Edn Pg No. 20

http://epaper.sakshi.com/c/31165744

# అట్టహాసం.. ట్రిపుల్ ఐటీ వార్షికోత్సవం





సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థినులు



పట్టాలను అందజేస్తున్న గోపాలకృష్ణన్ తదితరులు

రాయదుర్గం: ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ 17వ స్నాతకోత్సవం అట్టహాసంగా సాగింది. సంప్రదాయ వస్త్రధారణలతో విద్యార్థులు అలరించారు. 423 మందికి గ్రాడ్యుయేషన్, 136 మందికి పరిశోధక విద్యార్థులు, 11 మందికి పీహెచ్‌డీ పట్టాలను ప్రదానం చేశారు. ఇన్ఫోసిస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ క్రిస్ గోపాలకృష్ణన్, ట్రిపుల్‌ఐటీ చైర్మన్ ప్రొఫెసర్ రాజిరెడ్డి చేతుల మీదుగా ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ సమక్షంలో విద్యార్థులకు పట్టాలను, మెడల్స్ అందజేశారు.

- బెస్ట్ ఆల్‌రౌండర్ అంజలి అనిల్ షహానాయ్
- బెస్ట్ అకాడమిక్ పర్ఫార్మర్‌గా కేశవ్‌లాల్
- ప్రతిభచాటిన 11 మందికి బంగారు పతకాలు

**బంగారు పతకాలు సాధించింది వీరే..**

ట్రిపుల్‌ఐటీ-హైదరాబాద్ 17వ స్నాతకోత్సవంలో అకాడమిక్, ఎక్స్‌ట్రాకరికులర్ కార్యక్రమంలో బెస్ట్ ఆల్‌రౌండర్‌గా బీటెక్ సీఎస్‌ఈ పూర్తి చేసిన అంజలిఅనిల్‌షహానాయ్ మెడల్ సాధించింది. అంతేకాకుండా ఔట్‌స్టాండింగ్ అకాడమిక్ పర్ఫార్మర్‌గా పల్కియవర్ష్ కేశవలాల్ పతకాలను సాధించారు. కాగా బీటెక్‌లో అభినవ్ అగర్వాల్, కేశవలాల్, డ్యూయల్ డిగ్రీలో కార్తిక్ దత్త, తరుణ్ గుప్తా, ఆదిత్య శ్రీకర్, మలిరెడ్డి చాణక్య, రోహిత్ రాయ్, కృష్ణరోహిత్, ఎంటెక్‌లో నిఖితవాణి, చంద్రవతి, యాసాల చైతన్యరాఘవ బంగారు పతకాలను సాధించారు.

**సాంకేతిక పరిజ్ఞానం విలువ తెలుసుకోవాలి : గోపాలకృష్ణన్**

జీవితంలో సాంకేతిక పరిజ్ఞానం విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఇన్ఫోసిస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ పద్మభూషణ్ సేనాపతి క్రిస్ గోపాలకృష్ణన్ పేర్కొన్నారు. ట్రిపుల్‌ఐటీ- హైదరాబాద్ 17వ స్నాతకోత్సవాన్ని శనివారం గచ్చిబౌలి గాంధీసరోవర్‌లోని గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు. ట్రిపుల్‌ఐటీ చైర్మన్ ప్రొఫెసర్ రాజిరెడ్డి మాట్లాడుతూ.. సాంకేతికంగా ఎంతో ప్రగతి సాధించినా ఇంకా 50 శాతం మందికి దీనిని వినియోగించడం తెలియదన్నారు. కార్యక్రమంలో ట్రిపుల్‌ఐటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్ రామన్‌చర్ల, డీన్ ఆఫ్ అకాడమిక్ ప్రొఫెసర్ జయంతిశివస్వామి, పలువురు ఫ్యాకల్టీ ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Deccan Chronicle Main Edn Pg No. 5

http://epaper.deccanchronicle.com/articledetailpage.aspx?id=11320011

# Artificial Intelligence will be the order of the day, Kris tells IIITH

DC CORRESPONDENT
HYDERABAD, AUG. 11

**As many as 423 students graduated at the 17th convocation ceremony of IIITH with 136 research students, including 11 Ph.Ds.**

Demand for "making predictions" will go up and demand for people who make predictions will come down because of Artificial Intelligence, said Kris Gopalakrishnan, executive chairman-Infosys at the 17th convocation of International Institute of Information Technology Hyderabad (IIITH) on Saturday.

As many as 423 students graduated at the 17th convocation ceremony of IIITH with a record number of 136 research students, including 11 PhDs.

As many as 137 companies registered for conducting placements and made job offers to the graduating students.

The institute had 100 per cent placements last year. ECE students secured a 34 per cent increase in pay packages with average salary of ₹18 lakh.

Research-based (BTech and MS Research) Dual Degree ECE students secured 40 per cent higher packages than the BTech programme and many students secured international offers with highest package being at ₹1.5 crore.

Parkhiya Parv Keshavlal, BTech Electronics and Communication Engineering (ECE) was awarded the IIIT gold medal in recognition of his outstanding academic performance. The BTech Best all-rounder award was presented to Anjali Anil Shenoy BTech in CSE. Eleven students received programme gold medals.

Mr Gopalakrishnan who was the chief guest at the convocation ceremony delivered the convocation address. Professor Raj Reddy, chairman of governing council of IIIT-Hyderabad presided over the ceremony.

THE SUNDAY TIMES Main Edn Pg No. 8

https://timesofindia.indiatimes.com/city/hyderabad/423-students-pass-out-of-iiit-hyderabad-with-flying-colours/articleshow/65372469.cms



# 423 students pass out of IIIT-H with flying colours

TIMES NEWS NETWORK

Venkat Rao M



Students in a jubilant mood after the IIIT-H convocation ceremony on Saturday. (Inset) Kris Gopalakrishnan, executive vice-chairman, Infosys, presents all-rounder gold medal to Anjali Anil Shenoy, B Tech in CSE

**Hyderabad:** Over 420 students, including 11 PhD scholars, graduated from International Institute of Information Technology-Hyderabad (IIIT-H) and were awarded degrees at its 17th convocation ceremony held at Global peace auditorium, Gachibowli, on Saturday.

Infosys executive vice-chairman Kris Gopalakrishnan, who was the chief guest, delivered the convocation address, while IIIT-Hyderabad governing council chairman Raj Reddy presided over the ceremony. Parkhiya Parv Keshavlal, B Tech (ECE), was awarded the IIIT gold medal for his outstanding academic performance. However, the 'Best B Tech all-rounder award' was bagged by Anjali Anil Shenoy, B Tech (CSE). Eleven students received programme gold medals.

In all, 423 students, with a record number of 136 research students, were awarded degrees at the convocation ceremony. IIIT-H director Prof. P J Narayanan said, "We encourage the outgoing students to go out and conquer the world in their own unique ways. We request them to keep a little bit of IIIT-H in their hearts and connect back with the institute."